చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే

ఆత్మకూరు, డిసెంబర్ 10: చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. మంగళవారం మండలంలోని అక్కంపేటలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజం, కుటుంబంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అందరికీ న్యాయ విజ్ఞానం అవసరమన్నారు. పరకాల ఏసీపీ సతీశ్‌బాబు మాట్లాడుతూ ఆడవారికి, మగవారికి సమాన న్యాయం రక్షణ అవసరమన్నారు. వాటిని కల్పించే సంస్థల గురించి తెలుసుకోవాలన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి పల్లెపాడు దామోదర్, టీపీఎఫ్ అధ్యక్షుడు రమాదేవి, మాజీ ప్రజాప్రతినిధులు, సర్వోదయ సంస్థ సభ్యులు ఇందిర, రవీందర్, శ్రీలత, నగేశ్, సఖీ అడ్మిన్ హైమావతి, హరిత పాల్గొన్నారు.

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 10: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలను తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా రూపొందించినట్లు తెలిపారు. ఈనెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే ముసాయిదా జాబితా ప్రకటించామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 210 గ్రామ పంచాయతీలు, 1986 వార్డులు ఉండగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అంతే సంఖ్యలో పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. దీనిపై అభ్యంతరాలను ఈ నెల 12 వ తేదీలోగా తెలియజేయాలని, 12న అన్ని మండలాల్లో రాజకీయపార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరిస్తామని, కలెక్టర్ ఆమోదించాక ఈనెల 17న మండలాలు, జీపీల్లో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. డీపీఓ లక్ష్మీరమాకాంత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస్‌రావు, నేహాల్, నిశాంత్, ఫైజుల్లా, రజినీకాంత్, కుసుమ శ్యామ్ సుందర్, వెంకట్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను విమర్శించే స్థాయి లేదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమలాపూర్, డిసెంబర్ 10: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే స్థాయి మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీకి లేదని బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు ఎండీ దుర్వేశ్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకుని కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ తెలంగాణ ఉద్యమంలో ఆమె అడ్రస్ ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్‌ను అప్‌గ్రేడ్ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నాయకులు మాట్ల శ్రీధర్, పల్లపు సాంబయ్య, జీడీ వెంకటేశ్, ఆకినపల్లి ప్రశాంత్, మాట్ల రాజ్‌కుమార్, దినేష్, వినయ్ ఉన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నవారికి అభినందనలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: గల్ఫ్‌లో మహిళా సాధికారత, మహిళా భ్యున్నతికి కృషి చేస్తున్న మహిళలకు అంతర్జాతీయ మహిళా జీవనజ్యోతి పురస్కారం–2024 అందజేసిన ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐకి జీటీడబ్ల్యూసీఏకి గల్ఫ్ ఎన్ఆర్ఐ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు వివిధ దేశాల్లో ఈ అవార్డులు ప్రదానం చేస్తున్న డాక్టర్ మిర్యాల వరప్రసాద్‌కి గల్ఫ్ ఎన్ఆర్ఐ మహిళలు అభినందనలు తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలో తొలి ఎన్ఆర్ఐ అసోసియేషన్ జువ్వాది శ్రీనివాస్‌రావు, సామ్యూల్ దామెర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీటీడబ్ల్యూసీఏ ఏటా మహిళలతో బతుకమ్మ సంబురాలు వంటి అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **BANDA RAJANI** (Old Name) R/o H.No.31-3-806, Road No. 10/B, Parimila Colony, Near Waddepally Church, Hanumakonda District-506370 T.G. Changed my name as **KOMATI RAJANI** (New Name).
NTW-458

CHANGE OF NAME

I, **MOHAMMED HANEEFUDDIN S/o Late. MOHAMMED MUNEERUDDIN,** R/o H.No: 16-11-451/44, Chinthal, Warangal, Warangal Dist. TG, My father name Changed from **MUNEERUDDIN** to **Late. MOHAMMED MUNEERUDDIN** for all purpose.
NTW-000

WANTED

jobs Apply Now!

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హనుమకొండ చౌరస్తా: కేయూలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న కేయూ బీఆర్ఎస్వీ నాయకులు

ఎల్కతుర్తి: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీమదేవరపల్లి: ముల్కనూరులో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

హసన్‌పర్తి: తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డిది తుగ్లక్ పాలన

- సచివాలయంలో విగ్రహం మార్పుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి చిత్రపటాలు, విగ్రహాలకు క్షీరాభిషేకాలు

హనుమకొండ/హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సోనియాగాంధీ బర్త్‌డే సందర్భంగా తెలంగాణ సచివాలయం ఆవరణలో కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆగ్రహించారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్వీ నాయకులు పాలతో అభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర పాల్గొనగా బీఆర్ఎస్వీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గండ్రకోట రాకేశ్ యాదవ్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిది తుగ్లక్ పాలన అని, మార్పు అంటే పేర్లు, విగ్రహాలను మార్చడం కాదన్నారు. బతుకమ్మను.. తెలంగాణ తల్లి నుంచి విడదీయడం మన సంస్కృతిని పట్టించుకోకపోవడమేనని పేర్కొన్నారు. నాడు సోనియా గాంధీని బలిదేవత అని, నేడు తెలంగాణకు తల్లి అనడం రేవంత్ మార్క్ రాజకీయమని, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మన సంస్కృతీ సంప్రదాయాలను కాలరాసే కుట్ర

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేట్ వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి విద్యార్థి నాయకులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్వీ కేయూ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్, రాష్ట్ర విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు పాలమాకుల కొమురయ్య, యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ అరూరి రంజిత్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాలరాసేలా కుట్ర పన్నిందని, అందుకు తార్కాణమే బతుకమ్మను తెలంగాణతల్లి నుంచి వేరు చేయడం అన్నారు. యావత్ జాతిని జాగృతపరిచిన తెలంగాణ తల్లి పార్టీ కో, వ్యక్తికో సంబంధించినది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ, బతుకమ్మ చీరలు, బతుకమ్మ ఆటపాటలను చెరిపేసే కుట్రలకు తెగబడుతున్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకులు పిన్నింటి విజయ్‌కుమార్, రత్నం అశోక్, రోహిత్, విష్ణు, కాంక్షిత్, రాకేశ్, తరుణ్ పాల్గొన్నారు.

పరకాల: తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆడపడుచులను అవమానించడమే..

పరకాల: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పరకాల, నడికూడ మండలాల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ధూరిశెట్టి చంద్రమౌళి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చి ఆడపడుచులను అవమానపరిచారని అన్నారు. తెలంగాణ తల్లి చేతిలో నుంచి బతుకమ్మను తొలగించడం ఆడపడుచులను ఆవమానించడమేనని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దామెర మొగిలి, అడప రాము, బీఆర్ఎస్ నాయకులు ఆముదాలపల్లి అశోక్, గుండెబోయిన నాగయ్య, మాజీ జడ్పీటీసీ సిలువేరు మొగిలి, తిప్పర్తి సాంబశివరెడ్డి, శనిగరపు నవీన్, పంచగిరి శ్రీనివాస్, మార్త విక్రమ్, దుంపేటి నాగరాజు, జలాలొద్దీన్, బొట్ల నరేశ్, బాబురావు పాల్గొన్నారు.

విగ్రహాన్ని మార్చడం విచారకరం

ఎల్కతుర్తి: మండలంలోని జీల్గులలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పాలతో అభిషేకం చేశారు. తెలంగాణ తల్లి జాతి అస్తిత్వ, ఆత్మగౌరవానికి ప్రతీక అని, అలాంటి విగ్రహాన్ని మార్చడం విచారకరమన్నారు. మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ మహేందర్, గొల్లె మహేందర్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రావు, వీ శ్రీనివాస్, ఎస్ శంకర్, రావుల ప్రదీప్, జీ తిరుపతి, జంప య్య, చంద్రయ్య, లింగారెడ్డి, భాస్కర్, ప్రవీణ్, దేవాస్‌రెడ్డి, రమేశ్, రాములు, తిరుపతి, సమ్మిరెడ్డి, శ్యామల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐనవోలు: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

బతుకమ్మ లేకుండా చేస్తారా..?

భీమదేవరపల్లి: మండలంలోని ముల్కనూరులో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మాజీ జడ్పీటీసీ వంగ రవి మాట్లాడుతూ తెలంగాణ మహిళల ఆరాధ్యదైవం బతుకమ్మను తెలంగాణ తల్లి అరచేతిలో లేకుండా చేస్తారా? అని ప్రభుత్వంపై మండిపడ్డారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మేధావులతో నిర్ణయించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని, ఇతర రాష్ట్రాల్లోనూ వారి రాష్ట్ర తల్లి విగ్రహాలకు నెత్తిన మకుటం, ఆభరణాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంలో ఉన్న శ్రద్ధ నిరుపేదల సంక్షేమంపై ఉండాలని ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మండల సురేందర్, నాయకులు జక్కుల అనిత, మాడిశెట్టి కుమారస్వామి, జక్కుల రమేశ్, రచ్చ సంపత్, అప్పని భిక్షపతి, జీ రాజు, పూర్ణచందర్, జక్కుల రాజు పాల్గొన్నారు.

ఉద్యమంలో ఊరూరా విగ్రహాలు

హసన్‌పర్తి: ఎర్రగట్టు గుట్ట సర్కిల్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి కాంగ్రెస్ సర్కారు మార్పులు చేయడం తల్లిని అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఊరూర తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టి ఉద్యమించినట్లు చెప్పారు. ఆత్మ మాజీ చైర్మన్ చంద్రమోహన్, విక్టర్‌బాబు, నాగరాజు, వాసుదేవరెడ్డి, విజేందర్, దేవేందర్ పాల్గొన్నారు.

ఉద్యమం నాటి విగ్రహ మార్పు సరికాదు

ఐనవోలు: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలతో అభిషేకం చేశారు. నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్ పాల్గొని మాట్లాడారు. ఉద్యమ సమయంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడం సరికాదన్నారు. మాజీ సర్పంచ్ స్వామి, మాజీ ఎంపీటీసీ రాజు, మండల నాయకులు కుమార్, అశోక్, రఘువంశీ, దేవదాసు, రాములు, లక్ష్మణ్, రాజు, చందు, నాగరాజు, వెంకటరమణ, భిక్షపతి, రవి, జిందా పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: స్పష్టమైన పట్టుదల, నమ్మకంతో లక్ష్యాన్ని సాధించాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూ సెనెట్‌హాల్‌లో ఉదయం 'విశ్వవిద్యాలయ పర్సన్స్ విత్ డిఫరెంట్‌లీ ఏబుల్డ్ సెల్' ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ డిఫరెంట్‌లీ ఏబుల్డ్ దినోత్సవం' సందర్భంగా సంచాలకులు డాక్టర్ ఎ.రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయపరంగా, చట్టపరంగా రావాల్సిన అవకాశాలను తీరుస్తానన్నారు. పరిపాలన భవనంలో లిఫ్ట్ సౌకర్యం, విభాగాలు, కార్యాలయాలు, ఆఫీస్‌ల్లో ర్యాంప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. పాలక మండలి సభ్యురాలు కే అనితారెడ్డి మాట్లాడుతూ డిఫరెంట్‌లీ ఏబుల్డ్ పర్సన్స్ వారి బలాలను గ్రహించాలని, వాటిపై గట్టి నమ్మకం ఉండాలన్నారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ బీ సురేష్‌లాల్, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పాల్గొనగా, డిసెంబర్ 2023 నుంచి డిసెంబర్ 24 మధ్య పీహెచ్‌డీ పూర్తిచేసిన ఆర్.శంకర్‌నాయక్, బి.సంజీవ్, ఎన్.శంకర్, నరేష్, పీ శివకృష్ణను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. డిసెంబర్ 5న కంబోడియా దేశంలో నిర్వహించిన పారా త్రోబాల్ క్రీడల్లో విజయం సాధించిన క్రీడాకారులు డి.రమాదేవి, ఎం.కృష్ణవేణి, డి.భాగ్య, కే.జ్యోతి, డి.శ్రీనివాస్, జి.ప్రశాంత్‌ను సన్మానించారు. కార్యక్రమంలో శ్రీధర్‌కుమార్ లోఢ్ పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో బాక్సింగ్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: హనుమకొండ, వరంగల్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్‌లో ఈనెల 12న సబ్‌జూనియర్స్, 13న సీనియర్ మెన్స్‌కు జిల్లాస్థాయి బాక్సింగ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బి.రవీందర్‌కుమార్, జనరల్ సెక్రటరీ ఎం.కమలాకర్, సెక్రటరీ పి.రాజేందర్ తెలిపారు. జనవరిలో పుదుచ్చేరిలో జరిగే సౌత్‌జోన్‌సబ్ జూనియర్ బాయ్స్ అండ్‌గర్ల్స్ బాక్సింగ్ పోటీలు, ఉత్తరప్రదేశ్‌లో జరిగే ఎలైట్‌మెన్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సబ్ జూనియర్స్‌కు జనవరి 2011నుంచి 2012 డిసెంబర్ మధ్య జన్మించినవారు, సీనియర్స్ మెన్స్‌కు జనవరి 1984 నుంచి డిసెంబర్ 2005 మధ్య జన్మించినవారు అర్హులని తెలిపారు. ఉదయం 7 గంటలకు ఆధార్‌కార్డు, మున్సిపల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతోపాటు 2పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో హాజరుకావాలని, ఎంపికైన వారు ఈ నెల 20, 21తేదీల్లో సబ్‌జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్‌కు, 22, 23 తేదీల్లో సీనియర్ మెన్స్‌కు హైదరాబాద్ షేక్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయనారు. వివరాలకు 99597 11609 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలి

పున్నేల్ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులకు ఇంగ్లిషు పాఠాలు బోధిస్తున్న డీఈవో వాసంతి

ఐనవోలు, డిసెంబర్ 10: ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని డీఈవో వాసంతి సూచించారు. మంగళవారం మండలంలోని పున్నేల్ కాంప్లెక్స్ మీటింగ్‌కు హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. అనంతరం డీఈవో ఆరో తరగతి విద్యార్థులకు ఇంగ్లిషు వ్యాకరణం బోధించారు. కాగా, పున్నేల్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాయరాకుల పరమేశ్వర్ రూ.లక్షా 20వేల సొంత ఖర్చులతో నిర్మించిన కళావేదికను డీఈవో వాసంతి ప్రారంభించారు. అనంతరం హెచ్ఎంను సన్మానించి అభినందించారు. క్వాలిటీ కంట్రోల్ జిల్లా అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో పులి ఆనందం, హెచ్ఎం మాధవి ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

వాటా పెంచాకే ఎన్నికలు నిర్వహించాలి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: స్థానిక సంస్థల్లో బీసీల వాటా 42శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడుతున్నారని, బీసీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గతంలో 12 రోజుల ఆమరణదీక్ష చేసిన తర్వాత కుల గణన చేపట్టారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతానికి వాటా పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న సోమవారం జిల్లా కేంద్రంలో ఒక రోజు నిరసన దీక్ష చేయనున్నట్లు తెలిపారు. బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చంద్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జినుకల లక్ష్మణరావు, డివిజనల్ అధ్యక్షులు మహేందర్, గుర్రపు కరుణాకర్, వెన్నం రాజేందర్ పాల్గొన్నారు.

ఈవీఎంల స్ట్రాంగ్ రూముల తనిఖీ

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, డిసెంబర్ 10: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం తనిఖీ చేశా రు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి సాధారణ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ హనుమకొండ జిల్లాకు చెందిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతోపాటు భద్రతను పరిశీలించారు. భద్రత నిర్వహణ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో రమేశ్‌రాథోడ్, అధికారులు, పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస్‌రావు, శ్యాంసుందర్, ఎస్‌డీ ఫైజుల్లా పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఆత్మకూరు, డిసెంబర్ 10: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వైద్యాధికారి సైకియాట్రిస్ట్ ప్రహసీత్ సూచించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల ముందు టెన్షన్ పడొద్దని చెప్పారు. ఏకాగ్రతతో చదువుకొని ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. వైద్యాధికారి స్పందన, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైద్య సిబ్బంది బండి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: హనుమకొండ కాకాజీకాలనీలోని శ్రీ ఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో ప్రముఖ సీనియర్ రుమటాలజిస్ట్ డాక్టర్ వి.సునీల్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఉంటుందని నిర్వాహకులు మధుకర్ తెలిపారు. సుమారు రూ.3వేల విలువైన బీఎండీ టెస్ట్ (ఎముకల పటుత్వ నిర్ధారణ) పరీక్ష ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. మెడ, నడుము, మోకాళ్లనొప్పులతో బాధపడేవారు సంప్రదించవచ్చని, ముందుగా 99665 54455, 78935 88057 నంబర్లలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు స్థల పరిశీలన

కమలాపూర్, డిసెంబర్ 10: మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్న గ్రామాల్లో రెండు ఎకరాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగా రెవెన్యూ అధికారులు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఈమేరకు కమలాపూర్‌లో సర్వే నంబర్ 895లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు స్థలం కేటాయించనున్నారు. మండలంలో కమలాపూర్, ఉప్పల్, శనిగరం, గూనిపర్తి, కానిపర్తి, మర్రిపెల్లిగూడెం గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. సోలార్ ప్యానల్స్ ద్వారా ఉత్పత్తయిన కరెంట్‌ను సబ్‌స్టేషన్లకు పంపనున్నట్లు తెలిసింది.

ఉమ్మడి జిల్లా క్రికెట్ ప్రాబబుల్ జట్టు ఎంపిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ పరిధిలో జరిగే 2024–25 అండర్–14 పోటీల్లో పాల్గొంటున్న ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు హనుమకొండ రెడ్డిపురంలోని టీవీవీస్ సుఖాంత్ క్రీడా